# నిజస్వరూపం

**- షాహీన్**

''నేను ఉదయమే చెప్పాను కదే పెందలకడనే రమ్మని! ఇంతాలస్యం చేశావేం?'' బండి దిగుతున్న కూతుర్ని గేటు దగ్గరే అడిగింది వసంతమ్మ.

''మార్చి ఎండింగ్ కదమ్మా! బ్యాంక్‌లో పని ఎక్కువగా వుంది! అయినా త్వరగా రమ్మ న్నావు కానీ ఎందుకో కారణం చెప్పలేదు'' అంది సుచరిత టివిఎస్‌ని వరండాలో పెడుతూ.

''ఈరోజు నిన్ను చూడ్డానికి పెళ్లివారొస్తున్నారే! అందుకని...'' నసుగుతూ అంది వసంతమ్మ.

అసలే పని ఒత్తిడి వల్ల చిరాగ్గా వున్న సుచరితకు అది విని మరింత చిరాకేసింది.

''అమ్మా! నీకెన్నిసార్లు చెప్పాను! ఇలా నన్నందరి ముందు బలిపశువులా నిలబెట్టవద్దని!'' అంది కోపంగా.

''అంటే పెళ్లి చేసుకోకుండా ఎన్నాళ్ళిలా వుందామని నీ వుద్దేశం?'' అని గదిమింది సుచరిత బామ్మ.

''అలా దానిక్కాస్త గడ్డిపెట్టండత్తయ్యా! ముందు చదువంది! చదువైపోయింది! తర్వాత ఉద్యోగమంది! అదీ వచ్చింది. ఇంకా ఏవిటట? వూరుకుంటుంటే ఏకు మేకై పోతోంది'' అంది వసంతమ్మ కాస్త కోపంగా.

ఇంతలో లింగేశ్వరరావు గబగబా వచ్చి ''వచ్చావా అమ్మా! నీకోసమే చూస్తున్నాం. త్వరగా తయారవ్వు. వాళ్లొచ్చే వేళ్ళయింది'' అన్నాడు కంగారు పడిపోతూ.

మారు మాట్లాడక తన గదిలోకెళ్ళిపోయింది సుచరిత.

''అది తయారౌతుంది కానీ! మీరెళ్ళి పూలు, పళ్ళు తీసుకురండి!'' అంది వసంతమ్మ. అలాగేనంటూ బయలుదేరాడు లింగేశ్వర్రావ్.

• • •

సమయం సాయంత్రం అరున్నర కావస్తోంది. బయట కారు శబ్దం వినిపించడంతో సుచరిత తల్లీ తండ్రి బయటకు పరుగెత్తారు.

''రండి! రండి!'' చిరునవ్వుతో ఆహ్వానించారు. కాఫీ, టిఫిన్‌లు అయ్యాక ''అమ్మాయిని పిలిపించండి!'' అన్నాడు పెళ్లికొడుకు తండ్రి.

''వసంతం! అమ్మాయిని తీసుకురా!'' అన్నాడు



## విశాలమైన పార్కు

కెనడా ఆల్‌బెర్టాలో ఉన్న ఉడ్‌బ సెలో నేషనల్ పార్కు ప్రపంచంలోనే మిక్కిలి పెద్ద పార్కుగా పేరు తెచ్చుకుంది. 1922లో స్థాపించబడిన ఈ పార్కు వైశాల్యం 45,480 చ.కి.మీ.లు!

## అతిపెద్ద బుద్ధ విగ్రహం

హాంకాంగ్ (తూర్పు ఆసియా)లో ఒక దేవాలయానికి ప్రత్యేకంగా109 అడుగుల ఎత్తు, 300 టన్నుల బరువు తూగే ఎంతో ఉన్నతమైన బుద్ధ విగ్రహాన్ని బెంగాంగ్ మెషిన్ ఫ్యాక్టరీలో పోతపోసి తయారు చేశారు. ఈ తయారీలో అంతరిక్షనౌకలలో ఉపయోగించే తుప్పు నిరోధక పదార్థాలు ఉపయోగించడం విశేషం!


## పారశీక భాషలోకి మహాభారతం

సుప్రసిద్ధసంస్కృత మహా కావ్యం 'మహాభారతం' రెండోసారి పారశీక భాషలోకి అనువదింపబడింది. మొదట 340 సంవత్సరాలకు పూర్వం 'మిర్ గియాసుద్దీన్ ఆలీ ఖజ్వీనీ' అనునతడు మహాభారతాన్ని పారశీక భాషలోకి అనువదించాడు. తిరిగి ఇటీవల ఇరాన్‌కు చెందిన 'సయ్యద్ మహమ్మద్ రెజాస్ జలాలీ నెయ్‌నీ' ఇంకా ఎన్.ఎస్.శుక్లా ఇద్దరూ కలిసి రెండోసారి తర్జుమా చేశారు.

## ఎల్విస్ ప్రెస్లీ కారు విక్రయం

లాస్‌ఏంజెల్స్‌కు చెందిన ఇద్దరు పెట్టుబడిదారులు మైక్ క్రిసియన్, సతీష్‌పటేల్ 1981లో అమెరికా గాయకుడు ఎల్విస్ ప్రెస్లీకి చెందిన ఇటాలియన్ సారటెరా స్పోర్ట్స్ కారును రెండు మిలియన్ డాలర్లకు కొన్నారు. ఈ కారును 1974లో ప్రెస్లీ తన స్నేహితురాలికోసం 2,500 డాలర్లకు కొన్నాడు.

**- జి.ఎస్.**




లింగేశ్వరరావ్.

వసంతమ్మ వెళ్ళి సుచరితను తీసుకొచ్చింది.

''అమ్మాయి లక్ష్మీదేవిలా వుంది'' అంది పెళ్లికొడుకు తల్లి.

సుచరిత తల్లిదండ్రులు సంతోషపడిపోయారు.

''పేరేవిటమ్మాయ్?''

''సుచరితండి!''

''ఏం చదువుకున్నావ్?''

''బి.కామ్!''

''ఓహో! ఉద్యోగం... ఏదో...'' అర్థోక్తిగా ఆపేసింది.

''అవునండి! బ్యాంక్‌లో క్యాషియర్ ఉద్యోగం చేస్తున్నాను''

''ఏరా? నువ్వేమైనా అడుగుతావా?'' పెళ్లికొడుకు తండ్రి పెళ్లికొడుకుని అడిగాడు.

''ఆ... ఆహా... ఆ... అడుగుతాను!'' అన్నాడు.

''అన్నట్టు మీరు టివిఎస్ నడుపుతారట!''

''అవునండి! దానిమీదే నేను బ్యాంక్ వెళ్తాను!'' అంది వినయంగా.

''అవున్లెండి! ఈ హైదరాబాద్‌లో బస్సులు దొరకడం కష్టం కదా!'' అని మళ్లీ తనే ''మీకు సంగీతం అదీ ఏవన్నా?''

''రాదండి! నాకు ఇంట్రస్ట్ లేదు!''

''సినిమా పాటలైనా?''

''ఊహు!''

''తీరికుండదుగా బాబు! ఉదయం ఇంటిపనంతా చేసి ఆఫీసుకెళ్ళి మళ్ళీ సాయంత్రం ఇంటికొస్తుంది. ఏదో ఇంత తినేసి పడుకుంటుంది. ఇహ ఆదివారం వస్తే బట్టలుతకటం, సర్దుకోవడం... అదీ'' అంది వసంతమ్మ.

''ఇంకా ఏవైనా అడుగుతావట్రా?'' అడిగాడు పెళ్లికొడుకు తండ్రి.

పెళ్లికొడుకు ప్రకాశ్, తండ్రి చెవిలో ఏదో గుసగుసలాడాడు. అతను నవ్వుతూ ''రావుగారూ! మా అబ్బాయికి మీ అమ్మాయి నచ్చిందట!'' అన్నాడు.

''శుభస్య శీఘ్రం! ఇహ అమ్మాయిని లోనికి తీసుకెళ్ళండి!'' అన్నాడు శాస్త్రులు నవ్వుతూ. సుచరితను లోనికి తీసుకెళ్ళింది వసంతమ్మ

''ఇహ లాంఛనాలు, కట్న కానుకలూ అవీ...'' అంది పెళ్లి కొడుకు తల్లి. లింగేశ్వర్రావ్ గారికి గుండెలో రాయి పడ్డట్లైంది. అయినా నిబ్బరంగా ''మీ రెంతలో వున్నారో చెప్పండి!'' అన్నాడు.

''కట్నం ఏభై వేలు! అదీ మీ అమ్మాయి ఉద్యోగం చే... లేకపోతే లక్షరూపాయలే!'' గట్టిగా అం... డుకు తల్లి.

''లాంఛనాలు అవీ...'' అర్థోక్తిగా ఆపేశా... శ్వరరావ్.

''ఇహ ఆడపడచు లాంఛనాలూ, అవీ... ఘనంగానే వుండాలి. ఒక్కతే ఆడబడచాయె! ... పాటలంటే చెవి కోసుకుంటాడు. రోజూ టీవీలో ... నాటికలు, న్యూస్ చూడందే నిద్రపోడు. చల్లటి ... తప్పితే వేడినీళ్ళు అసలు తాగలేడు. ఫోమ్‌బెడ్, ... ల్‌కాట్ మంచం, డ్రెస్సింగ్ టేబుల్... యి... అందరూ యిస్తూనే వున్నారాయే!'' అంది గు... నంగా.

శాస్త్రులు నవ్వుతూ ''రావుగారికి అంతా అర్థమై వుంటుంది'' అన్నాడు.

''ఆ...ఆ... అంతా అర్థమైంది. కానీ బావగారు మీరు కూడా కొంచెం ఆలోచించాలి. నేనా వచ్చే సంవత్సరం రిటైరైపోతాను. సుచరిత పెళ్లి చేసేసినా యింకా దాని వెనక ఓ కూతురు, ఓ కొడుకూ వున్నారు. కొడుకుని చదివించాలి. కూతురి పెళ్లి చేయాలి. స్కూలు ప్రిన్సిపాల్‌గా నాకెంత వస్తుందో మీకు తెలియందు కాదు. మీరు కాస్త దయవుంచి తగ్గిస్తే...'' అని శాస్త్రులతో ''ఏవయ్యా శాస్త్రులూ నువ్వైనా చెప్పి కాస్త వారిని ఒప్పించవయ్యా!'' అన్నాడు.

శాస్త్రులు ''అయ్యా! కట్నం మీరడిగినట్లే యాభై వేలు యిస్తారు. కానీ మిగతా విషయాలు'' అంటూ నసిగాడు.

''మీరు మరీను శాస్త్రులుగారు! అయినా మేమేమంత ఎక్కువ అడిగామనీ? ఈరోజుల్లో ప్యూనుకే ఏభై వేలు యిస్తున్నారు! ఇంకా మేం తక్కువే అడిగాం!''

''అది కాదమ్మా! అమ్మాయి కూడా ఉద్యోగం చేస్తుంది. మీరు మరోమారు ఆలోచించాలి'' అన్నాడు.

ఇద్దరూ బైటకు వెళ్ళి ఏవేవో మాట్లాడుకున్నారు. చివరికి కట్నం ఏభైవేలు, బ్లాక్ అండ్ వైట్ టీవీ, మంచం, డ్రెస్సింగ్ టేబుల్ యివ్వడానికి ఒప్పుకున్నారు. సంబంధం సెటిలైంది.

శుభస్యం శీఘ్రం అన్నారు పెద్దలు. ''ఎంత త్వరలో అయితే అంత త్వరగా ముహూర్తం పెట్టేస్తే మంచిది! మళ్ళీ ఆషాఢమాసం వస్తే మరో రెండు నెలల వరకు ఆగిపోవాల్సిందే!'' అన్నాడు శాస్త్రులు.

అందరూ ఆలోచించి మరుసటి నెలలో ముహూర్తం నిర్ణయించారు.

'మీ అంతే నేనూ చదువుకున్నాను! మీలాగే నేనూ సంపాదిస్తున్నాను! మీకంటే దేంట్లో తక్కువని నేను మీకు కట్నం ఇవ్వాలని అడగాలన్పించింది సుచరితకు. కానీ ఆమెకున్న సంస్కారం, తల్లిదండ్రుల పరువు, మర్యాద ఆమె నోరు మూయించేశాయి'.

• • •

పెళ్లిచూపులు జరిగిన వారం తర్వాత సుచరిత ఆది వారం నాడు సినిమా హాలులో టిక్కెట్ల కోసం నిల్చుని వుంది.

''హలో మిస్ సుచరిత!'' అంటూ నెమ్మదిగా వినిపించడంతో పక్కకు చూసింది. ప్రక్కనే ప్రకాశ్ నిల బడి వున్నాడు.

''ఓ, మీరా!'' తడబాటుగా అంది.

''సినిమాకొచ్చారా?'' అడిగాడు ఏం మాట్లాడాలో తోచక.

''ఊ'' అంది.

''నాక్కూడా ఓ టికెట్ తీయరూ!'' అభ్యర్థించాడు.

''అలాగే!'' అంది.

''ఇదుగోండి డబ్బులు!'' అని డబ్బులిచ్చాడు.

''ఫర్వాలేదు లెండి! నేను తీస్తాను'' అంది.

''ఫర్వాలేదు! ఉంచండి'' అని మళ్ళీ ''మీరొక్కరే వచ్చారా?'' అడిగాడు.

''లేదు! నేను మా చెల్లాయ్, అమ్మా వచ్చాం! వాళ్ళి ద్దరూ అక్కడ కూర్చుని వున్నారు. టికెట్లిచ్చే సమయా నికి వచ్చేస్తారు'' అంది.

''ఓహో!'' అని అక్కడికెళ్ళి వసంతమ్మగారికి నమ స్కారం చేసిమాట్లాడసాగాడు.

• • •

సినిమాహాల్లో ఇంటర్వెల్ కందరికీ కూల్‌డ్రింక్స్, పాప్‌కార్న్ తెచ్చాడు. సుచరిత డబ్బిచ్చినా పుచ్చుకో లేదు. మళ్ళీ తనే ఖాళీ సీసాలు తీస్కెళ్ళి యిచ్చేసి వచ్చాడు. సినిమా అంతా అయిన తర్వాత వారిని ఆటో ఎక్కించి డబ్బు తనే ఇచ్చాడు.

సుచరిత తల్లి దారి పొడవునా ప్రకాశ్‌ను పొగడసా గింది. ఇంటికొచ్చింతర్వాత కూడా ''హాహా! ఏం వినయం! ఏం విధేయత. ఈరోజుల్లో అంత బుద్ధి మంతులైన మగవాళ్ళని నేనెక్కడా చూడలేదనుకోండి! ఏమండీ! మనమ్మాయి నిజంగా చాలా అదృష్టవంతు రాలండీ! నాతో ఎంతమర్యాదగా మాట్లాడారనుకు న్నారు? ఆ అబ్బాయిని చూస్తే భలే ముచ్చటేసిందను కోండి! అలాంటివాడు మనింటి అల్లుడు కాబోతున్నా డంటే నాకు ఏనుగెక్కినంత సంబరంగా వుందను కోండి!'' అంటూ నాన్‌స్టాప్‌గా అతన్ని ఆకాశానికెత్తే సింది.

మరోసారి ప్రకాశ్ 'బిర్లామందిర్' వద్ద కన్పించి వాళ్ళను టాంక్‌బండ్‌కు తీసుకెళ్ళాడు. అక్కడనుండి పబ్లిక్ గార్డెన్ తీసుకెళ్ళి అంతా తిప్పి చూపించి ఆటోలో వాళ్ళను ఇంటికి పంపాడు.

• • •

ఇవన్నీ జరిగిన పదిరోజుల తర్వాత సుచరిత టివి ఎస్ మీద స్పీడ్‌గా వెళ్ళిపోతోంది. సడన్‌గా 'రెడ్' సిగ్నల్ లైట్ వెలగడంతో ఠక్కున బండాపి పక్కకు చూడసాగింది.

''హాయ్ చరితా!'' అన్న పిలుపు వినిపించడంతో అటువైపు తిరిగి చూసిందామె. ఎదురుగా అనంత్!

''హాయ్ అనంత్! హౌ డు యు డూ'' అంది దిగుతూ.

''ఫైన్! అన్నట్లు నీకు బ్యాంక్‌లో ఉద్యోగం దొరికిం దని విన్నాను. నిజమేనా?'' అడిగాడు.

''అవును! నూటికి నూరుపాళ్ళు నిజం! అలా డిగ్రీ పూర్తి చేశానో లేదో ఇలా బ్యాంకు పరీక్షలు వ్రాయడం, పాసవ్వడం, ఉద్యోగం రావడం, ఉద్యోగం కూడా లక్కీగా యీ ఊళ్ళోనే దొరకడం... అంతా... అలా... అలా... జరిగిపోయాయి'' అంది సంతోషంగా.

మళ్ళీ తనే ''నా మ్యారేజ్ కూడా సెటిలైంది. వచ్చే నెలలో పెళ్ళి! పెళ్ళికూడా ఈ ఊళ్ళోనే! అతనిదీ యీ ఊరే! నువ్వు తప్పకుండా రావాలి!'' అంది.

''ఈజిట్? అయితే డబుల్ కంగ్రాట్స్! ఈ రెండు శుభవార్తలు మాకెవ్వరికీ చెప్పకుండా పార్టీ ఎగ్గొడదా మనుకున్నావా?'' అడిగాడు.

''అదికాదు అనంత్!'' అని ఏదో చెప్పబోయేలోగా వెనుక హారన్ వినిపించడంతో ''పద చరితా! హోటల్ కెళ్ళి మాట్లాడుకుందాం!'' అంటూ దగ్గర్లో వున్న హోటల్ వైపునకు దారితీశాడు.

సుచరిత బండిని రోడ్డు దాటించి ఒక పక్కగా స్టాండ్ వేసింది. ఇద్దరూ లోనికెళ్ళారు.

అనంత్, సుచరిత క్లాస్‌మేట్స్! సుచరిత చదువుకునే రోజుల్లో క్లాస్‌లో అందరూ కలిసిమెలిసి ఫ్రెండ్లీగా వుండేవారు. కాలేజీ చదువులు పూర్తయ్యాక ఎవరి దారి వాళ్ళదైంది. మళ్ళీ యిప్పుడు కలిసారు.

ఫ్రెండ్స్ విషయాలు ఎవరెవరు ఏం ఏం చేస్తున్నారో అన్నీ చెప్పసాగాడు అనంత్. సుచరిత కూడా తన ఫ్రెండ్స్ విషయాలు, ఎవరెవరికి పెళ్ళిళ్ళయ్యాయో? ఎవరెవరు ఉద్యోగాలు చేస్తున్నారో అన్నీ చెప్పింది.

''అన్నట్టు అడగడమే మర్చిపోయా బండి కొత్తగా కొన్నదా?'' అడిగాడు అనంత్.

''అవును! ఉద్యోగం వచ్చింతర్వాత కొన్నాను'' అంది.


''బాగుంది. అయితే త్రిబుల్ కంగ్రాట్స్ చెప్పాలి నీకు!'' నవ్వుతూ అన్నాడు.

''మాటలు తర్వాత గానీ, ముందు నీకు పార్టీ యివ్వదలిచాను'' అంది సుచరిత.

''థాంక్స్!'' నవ్వుతూ అన్నాడు అనంత్.

''అన్ని విషయాలు చెప్పుకున్నాం గాని, నువ్వెక్కడ ఉద్యోగం చేస్తున్నావో చెప్పలేదు'' అడిగింది సుచరిత.

## మెచ్చుకోలు




ఒక హీరో గురించి మరో హీరో పొగడడం చాలా అరుదు. కానీ వెంకటేష్ మాత్రం తనకు నచ్చిన హీరో పవన్‌కళ్యాణ్ అని ప్రకటించాడు. అంతేకాదు ''పవన్ కళ్యాణ్ వర్కింగ్ స్టైల్ నాకు బాగా నచ్చింది. సినిమా మొత్తం నేచురల్‌గా ఉండడానికి కష్టపడి జాగ్రత్తలు తీసుకుంటాడు' అని మెచ్చుకుంటు న్నాడు. 'ప్రతీదీ వాస్తవికతకు దగ్గరగా ఉండేలా చూసుకోవడంలో మా ఇద్దరిదీ ఒకే పద్ధతి' అని తనను తాను కూడా మెచ్చుకుంటున్నాడు. మరో విషయం ఏమిటంటే వెంకి, పవన్‌లు మంచి మిత్రులు కూడా.

## శిల్పాషెట్టి చెల్లెలు

శిల్పాషెట్టి తన చెల్లెలు షమితాషెట్టిని హీరోయిన్‌గా రంగప్రవేశం చేయించింది. ప్రముఖ హీరో విజయ కాంత్ నటించే రాజ్యం చిత్రంలో షమితాషెట్టి కథా నాయికగా ఎంపికయింది. గతంలో కొంతమంది హీరోయిన్‌లు తమ చెల్లెళ్ళను హీరోయిన్‌లుగా పరి చయం చేయడం మనకు తెలిసిందే. ప్రస్తుతం ఆ లిస్టులో శిల్పాషెట్టి కూడా చేరింది.

-శివానంద్.ఎన్





## పెళ్లి

మతిమరుపు ప్రొఫెసర్‌తో అతని భార్య ''మన అబ్బాయి, ఎదురింటి అమ్మాయిని పెళ్లి చేసుకుంటానని మంకుపట్టు పడుతున్నాడు'' అంది.

''పోనీ వాడి మాట ప్రకారమే పెళ్లి చేస్తే పోలా?''

''మీ మతిమరుపు మండిపోనూ! మన అబ్బాయి వయస్సు పన్నెండేళ్లే కదండీ!''

## ఎంత

ఒక కస్టమర్ కౌంటర్లో వున్న ఓనర్ దగ్గరకు వెళ్లి ''నేను ఈ బార్‌ను కొనాలనుకుంటున్నాను. ఎంతలో వస్తుంది?'' అని అడిగాడు.

''డెబ్బయి అయిదు రూపాయలు ఇవ్వండి'' అన్నాడు ఓనర్.

కస్టమర్ ఇచ్చాడు. తరువాత అతన్ని బయటకి గెంటించాడు ఓనర్.

వింతగా చూస్తున్న కస్టమర్లకేసిచూసి ''రోజూ మూడు పెగ్గులు తాగిన తరువాత ఇదే వాదన'' అన్నాడు.


## సంతోషం

వెంకట్రావు, సుబ్బారావులు బార్లో మందు తాగుతున్నారు.

''సుబ్బారావ్! ఏం సంగతి. చాలా సంతోషంగా వున్నావు?''

''ఇవ్వాళ నా భార్య తను కావాలో, మందు కావాలో తేల్చుకోమని చెప్పింది'' ఆనందంగా చెప్పాడు సుబ్బారావు.

-వి.శ్యామ్‌కుమార్ (బీదర్)




''నేను, నేను సికిందరాబాద్‌లో ఓ ప్రెస్‌లో పనిచేస్తున్నాను'' నిరాశగా చెప్పాడు.

''అనంత్! నిన్ను నువ్వే ఎందుకలా కించపరుచుకుంటావ్? ప్రయత్నిస్తే ఉద్యోగం తప్పకుండా లభిస్తుంది''

''ప్రయత్నిస్తూనే వున్నాను. కానీ అదృష్టం...'' అంటూ వుండగానే బేరర్ రావడంతో మాటలాపేశారు ఇద్దరూ.

తినడం, తాగడం పూర్తయ్యాక ఒకరి అడ్రస్ మరొకరు తీసుకుని బయటకు వచ్చారు. బయటకు వచ్చాక తలెత్తి చూస్తే సుచరిత బండిదగ్గర ప్రకాశ్ నిలబడి వున్నాడు. అతని కళ్ళు కోపంతో ఎర్రబడి వున్నాయ్! సుచరిత కేమీ అర్థం కాక అతని వద్దకెళ్ళింది.

''చరితా! మరి నే వెళ్ళొస్తాను! వెడ్డింగ్ కార్డ్ తప్పకుండా పంపు! నేను తప్పకుండా వస్తాను. ఈ విషయాలన్నీ మన ఫ్రెండ్స్‌కి చెప్తాను'' అని గబగబా సిగ్నల్ వద్ద ఆగిన బస్సు ఎక్కి వెళ్ళిపోయాడు అనంత్.

ప్రకాశ్ తన వుడ్‌బి అని పరిచయం చేద్దామనుకునే లోగా అతను వెళ్ళిపోవడంతో ఆ ప్రయత్నం విరమించుకుంది.

ప్రకాశ్ చరిత దగ్గరికొచ్చి ''ఎవరతను?'' కూల్‌గా అడిగాడు.

కలిసిన రెండుమార్లు ఎంతో మర్యాదగా మాట్లాడిన ప్రకాశ్ ఆరోజు, ఆవిధంగా నడిరోడ్డుమీద అమర్యాదగా మాట్లాడుతుంటే ఆశ్చర్యంతో పాటు అసహ్యం కూడా వేసింది. అయినా నిగ్రహించుకుని ''అనంత్! అని నాక్లాస్‌మేట్'' అంది నెమ్మదిగా.

''అతను నీకు క్లాస్‌మేటా? ఓహో! అయితే హోటల్కెందుకెళ్ళినట్లో?'' వెటకారంగా అన్నాడు.

సహనాన్నంతా కూడగట్టుకుని ''నాకు ఉద్యోగం దొరికింది కదా అని పార్టీ యిద్దామని రెస్టారెంట్‌కు తీసుకెళ్ళాను'' అంది.

''ఉద్యోగం నిన్ననే దొరికిందా?'' మళ్ళీ అతని మాటల్లో హేళన.

సుచరితకు బాగా కోపం వచ్చింది. అయినా తమాయించుకుని ''ప్లీజ్! హోటల్‌కు వెళ్ళి మాట్లాడుకుందాం రండి!'' అంటూ హోటల్ వైపు దారి తీయబోయింది.

కానీ అతను ''ఇప్పుడేగా లోపలి నుండి వచ్చావ్! మళ్ళీ ఎందుకు? అయినా నేనడుగుతున్నదేవిటి? నువ్వు చెప్తున్నదేవిటి?'' కోపంగా అడిగాడు.

సుచరిత గాభరాగా ఇరువైపులా చూసింది ఎవ... రైనా చూస్తున్నారేమోనని. కానీ ఎవరూ ... చూడడం లేదు. ఎవరి దారిన వారు హడావిడి... పోతున్నారు. ఊరికి దూరంగా వున్న ప్రదేశ... రోడ్డుమీద కూడా జనం అంతగా లేరు.

''నిన్నే!'' గట్టిగా అడిగాడు.

''ఉద్యోగం దొరికి చాలా నెలలైనా మేం కలిసింది యిప్పుడే. అందుకే అతనికి పార్టీ...'' ఈసారి గట్టి... అంది.

''అయితే ఇటువంటి క్లాస్‌మేట్స్ నీకెంతమంది వున్నారో లిస్ట్ రాసి యివ్వు!'' హేళనగా అన్నాడు.

సుచరిత ఇక కోపాన్ని ఆపుకోలేకపోయింది.

''మిస్టర్ ప్రకాశ్! మైండ్ యువర్ టంగ్! ఇది రోడ్డనే విషయం మరిచి మాట్లాడుతున్నారు. నా క్లాస్‌మేట్‌కు పార్టీ యివ్వడం తప్పా? అదేదో పెద్ద నేరమూ, పాపమూ చేసినట్లు మాట్లాడుతున్నారే? అసలు నన్ను శాసించే అధికారం మీకెక్కడిది? అసలు... అసలు... మీరు నాకేమౌతారని నన్ను శాసించడానికి'' ఆవేశంగా అడిగింది.

''నీక్కాబోయే భర్తను! నువ్వు నా యిష్టానుసారంగా నడుచుకోవాలి! కానీ నీ వేషాలు నా దగ్గర చెల్లవు. ముఖ్యంగా నువ్వు పరాయి మగాళ్ళను రాసుకు పూసుకు తిరగడం నాకిష్టం లేదు. నువ్వేకాదు, ఏ ఆడదీ అలా చేయడం నాకిష్టం వుండదు. అలాంటి వారంటే నాకు చులకన!''

సుచరిత ఒక్కసారిగా ఆశ్చర్యపోయింది. ఆమె కిప్పుడిప్పుడే అతని నిజస్వరూపం తెలుస్తోంది. తను తన్ని పెళ్లి చేసుకుంటే తను ఎదుర్కొనే పరిణామాల గురించి ఆమె ఆలోచించసాగింది. అనుమానపు భర్తను భరించడం ఎంత దుర్లభమో ఒక్క క్షణం ఊహించింది.

''హు! కాబోయే భర్తేగాని, ఇంకా కాలేదుగా! థాంక్ గాడ్! థాంక్స్ ఎలాట్ టు యు! పెళ్లి కాకముందే నా క్లాస్‌మేట్‌కు పదిమంది మసిలే రెస్టారెంట్‌లో పార్టీ ఇచ్చినందుకే నా మీద అనుమాన పడి నన్ను నడిరోడ్డుమీద అనుమానిస్తూ నానా మాటలంటున్నారే! ఇక పెళ్ళైన తర్వాత నన్నెంత హీనంగా, నీచంగా చూస్తారో తలచుకుంటేనే భయమేస్తోంది. నేను ఉద్యోగం చేసే స్త్రీని! అక్కడ సవాలక్ష మందితో మాట్లాడవలసి వస్తుంది. ఎవ్వరైనా నేనంటే పడక, మీ భార్య మంచిది కాదని చెప్తే నమ్మేసి, విడాకులిచ్చేసినా ఆశ్చర్యపోనవసరం లేదు. మీ నిజ స్వరూపం బయటపడింది. అలా తెలిసినట్లు చేసిన ఆ భగవంతుడికి శతకోటి ధన్యవాదాలు! బై మిస్టర్ ప్రకాశ్! అండ్ గుడ్ బై టు యు ఫరెవర్'' అంటూ టివిఎస్ ఎక్కి వెళ్ళిపోయింది మిస్ సుచరిత.

ఆమె కాళ్ళా వేళ్ళా పడి బతిమలాడుతుందేమోనని అనుకుంటున్న ప్రకాశ్ అలా నిశ్చేష్టుడై నిలబడిపోయాడు.

★